క్లుప్తంగా

పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎస్సై



రఘునాథపల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన రఘునాథపల్లి ఎస్సై దూరిమెట్ల నరేష్ సోమవారం వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను మర్యాద పూర్వకంగా కలిశారు. హనుమకొండలో సీపీని కలిసి మొక్క, పుష్పగుచ్ఛం అందజేశారు.

నివాళి

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుల సోమయ్య మృతి చెందాడు. కాగా, ఆయన మృతదేహానికి పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, రెడ్డి రాజుల రమేష్, ఈదునూరి రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె విరమణ

జనగామ రూరల్: సమస్యలు పరిష్కారించాలని అద్దె బస్సు డ్రైవర్లు రెండు రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెను ఎట్టకేలకు బస్సు యజమానులు స్పందించడంతో సోమవారం విరమించారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు తెలిపారు. యాజమాన్యాలతో చర్చలు జరపగా వేతన పెంపు, సంవత్సరానికి బోనస్, యూనిఫామ్ తదితర కార్మికుల డిమాండ్లు ఒప్పుకోవడంతో సమ్మె విరమించారని చెప్పారు. సమ్మెకు సహకరించిన ప్రజలకు, అధికారులకు, పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, జోగు ప్రకాష్, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, వెంకటేశ్వర్లు, రమేష్, వెంకట్‌రెడ్డి, కొమురయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు ఆలయం ముస్తాబు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ బోనాలకు ఆలయం ముస్తాబైంది. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి సాంబయ్యవెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు పూజరి రాజ్‌మోహన్‌లు మాట్లాడుతూ నేడు(మంగళవారం) మధ్యాహ్నం 2 గంటలకు గౌడ కులస్తులు ఇళ్ల నుంచి బోనాలతో బయలుదేరి ఆలయానికి చేరుకొని పట్నం వేస్తారని తెలిపారు. తాళ్లపల్లి రామనారయణ, క్రాంతి కుమార్, బాలమల్లు, మొగిళి, గట్టు రవి, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

మూడు ఉద్యోగాలకు ఎంపికైన భాస్కర్



రఘునాథపల్లి: కృషి ఉంటే మనుషులు రుషులవుతారనే నానుడిని నిజం చేస్తూ మండలంలోని భాంజీపేట గ్రామానికి చెందిన కన్న లక్ష్మి-సోమనర్సయ్య దంపతుల కుమారుడు భాస్కర్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచాడు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికై సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ప్రతిని అందుకున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి కళాశాలల వరకు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేశారు. 2017లో గురుకుల టీజీటీ ఉద్యోగం, 2019లో (టీఆర్‌టీ) తెలుగు లాంగ్వేజ్ పండిట్ ఉద్యోగం సాధించగా తాజాగా జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికై ముచ్చటగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పేదరికం చదువుకు, ఉద్యోగం సాధంచడానికి అడ్డుకాదని, కష్టపడితే ఫలితం తప్పక ఉంటుందన్నారు. తన తల్లిదండ్రులు, భార్య ప్రోత్సాహంతో జూనియర్ లెక్చరర్ జాబ్ సాధించినట్లు తెలిపారు. పేదరికంలో కష్టాలు చూసానని, ఉన్నతస్థాయి ఉద్యోగం సాధించి పేద, మధ్య తరగతి వర్గాలకు సేవలందిస్తానని పేర్కొన్నారు. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన భాస్కర్‌కు స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

కేసు నమోదు

చిల్పూరు: మద్యంమత్తులో యువతిని లైంగికంగా వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. వివరాలు .. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కుంట తిరుపతి ఇదే మండలం ఫత్తేపూర్ పంచాయతీ పరిధిలోని తండాకు చెందిన యువతిని మద్యం మత్తులో లైంగికంగా వేధిస్తున్నాడు. ఎన్నిసార్లు హెచ్చరించినా పద్ధతి మార్చుకోకపోవడంతో సోమవారం యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. మండలంలోని చిన్నపెండ్యాల వద్ద సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా వాటిని పట్టుకుని సీజ్ చేయడంతో పాటు ఇల్లందుల అశోక్, బూర్ల రాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆడపడుచులకు అండగా కాంగ్రెస్

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



దేవరుప్పుల: లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

దేవరుప్పుల: ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ సర్కారు నిలుస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బస్వ సావిత్రితో కలిసి 33 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో మేరకు సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ వంటి నాలుగు పథకాలు అమలులోకి వచ్చాయని, త్వరలో మిగితా సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత డిసెంబర్ 7 నుంచి వివాహం చేసుకున్న ఆడపడుచులకు అదనంగా తులం బంగారం ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి, తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్, నాయబ్ తహసీల్దార్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తాం..

కొడకండ్ల: ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగునింపడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మొండ్రాయి, లక్ష్మక్కపల్లి, కొడకండ్లలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకొని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి సమయ పాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఎంపీటీసీ విజయలక్ష్మీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, నాయకులు సునీల్‌రెడ్డి, భిక్షపతి, శ్రీవర్ధ, యాకేష్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



లింగాలఘణపురం: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



బచ్చన్నపేట: గోపాల్‌నగర్‌లో..

లింగాలఘణపురం/బచ్చన్నపేట: లింగాలఘణపురంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేసిన సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ సదానందం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శివకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్‌లో జీపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఘనపురం నాగేష్, కార్యదర్శి నీల జంపయ్య, యూత్ అధ్యక్షుడు నీల నవీన్, నాయకులు నీల పప్పి, జనార్దన్, జన్నీ, పస్తం పోషయ్య, చింతల కరుణాకర్, కేశవులు, సందెల రాము, నల్లగోని బాలకిషన్‌గౌడ్, బండకింది హరిబాబుగౌడ్, అల్వాల ఎల్లయ్య, దిడ్డిగ రమేష్, వద్ది ఎల్లయ్య, అవదూత శ్రీనివాస్, గంగరబోయిన మహేందర్, మాసపేట రవీందర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని సముద్రాల 11కేవీ ఫీడర్ పరిధిలో మంగళవారం నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీఎల్ శివునిపల్లి ఏఈ ఉప్పుల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం తదితర పనుల కోసం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

సీఎం ప్రకటన అభినందనీయం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

పాలకుర్తి టౌన్: హైదరాబాద్‌లోని ట్యాంకు బండ్‌పై తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పాలకుర్తిలో సోమవారం ఐలమ్మ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్ మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవడం కోసం రాష్ట్ర రాజధానిలో విగ్రహ ఏర్పాటు హర్షణీయమని అన్నారు. సీఎంతో పాటు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి కృతజ్ఞలు తెలిపారు. సీనియర్ నాయకుడు బొబ్బాల రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలగం కుమార్ స్వామి, ఐలమ్మ మనవడు చిట్యాల రాంచంద్రం, మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య, లొంక అయిలయ్య, చిట్యాల శ్వేత సంపత్, గుమ్మడిరాజు సాంబయ్య, మచ్చ సోమయ్య పాల్గొన్నారు.

యువత ఓటు విలువ తెలుసుకోవాలి



మాట్లాడుతున్న డీటీ విమల

చిల్పూరు: 18 ఏళ్లు నిండిన యువత ఓటు విలువ తెలుసుకోవాలని డీటీ విమలవెంకటరమణ అన్నారు. మండలంలోని పల్లగుట్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం వరంగల్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం హెచ్ఎం కేతిడి నర్సింమారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేయించుకోవాలని, అందుకు 6,7,8 ఫామ్‌ల గురించి తెలుసుకోవాలని అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందన్నారు. అనంతరం యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లాక్ లెవల్ క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. పంచాయతీ కార్యదర్శి బాపునాయక్, కారోబార్లు జీడి ఆనందం, వెంకట్రాజం, యూత్ సభ్యులు యేసోబు, రమేష్, సందీప్, సతీష్ పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి



సేవాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ

నర్మెట: మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవాకేంద్రం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎండీ ఖాజామొహియుద్దీన్ సోమవారం తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులకు అనుగుణంగా ప్రతీ సంక్షేమ పథకం అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అర్హులైన వారు సేవాకేంద్రంద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెరచి ఉంటుందన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల పూరింపులో తప్పులు చోటు చేసుకున్న కారణంగా జీరో విద్యుత్ బిల్లులు 67 శాతం మందికి మాత్రమే లబ్ధిచేకూరిందని మిగిలిన వాటిని సేవాకేంద్రంలో తిరిగి సరిచేయించాలని ఏఈ నర్సింహ తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

నర్మెట: విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి మండలంలోని మల్కపేట పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మండల విద్యాధికారిగా బానోత్ లోకేష్, హెచ్ఎంగా బానోత్ సాయిచరణ్, ఉపాధ్యాయులుగా అభిరాం, దీక్షిత్, గోపి, భానుశ్రీ, మమత, శ్రావణి, గౌతమిలు బోధనాభ్యసన సామగ్రితో పాఠాలు బోధించి ఉపాధ్యాయుల ప్రసంశలు అందుకున్నారు. శ్రీధర్, సీహెచ్ తిరుపతిరెడ్డి, వై. శ్రీనివాస్, ఇ. శివప్రసాద్ ఉన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని వినతి

జనగామ రూరల్: ఏడాది నుంచి డీడీలు కట్టి గొర్రెల పంపిణీ కోసం ఎదురు చూస్తున్న వారికి వెంటనే రెండో విడత పంపిణీ చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవేందర్, రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. అలాగే ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డికి, యశస్విని రెడ్డి, కడియం శ్రీహరికి వినతిపత్రాలు అందజేశారు. నాయకులు బాలరాజు, వెంకటయ్య, రాజు, కృష్ణ, యాదయ్య ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



విద్యార్థులతో హెచ్ఎం, దాతలు, ఉపాధ్యాయులు

రఘునాథపల్లి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు వెళ్తే ఆశయాలు నెరవేరుతాయని మండలంలోని మండలగూడెం హెచ్ఎం భారత రవీందర్ అన్నారు. సోమవారం పాఠశాలలో ఆరూరి గంగ పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లు, గాదె ప్రకాశ్ 9వ తరగతి విద్యార్థులకు ప్రపంచ దేశ రాష్ట్ర వివరాలను తెలిపే అట్లాస్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. సేవా బావంతో విద్యార్థులకు పరీక్షల కిట్లు, అట్లాస్‌లను బహుకరించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పిట్టల కనకయ్య, ఉపాధ్యాయులు రామమోహన్, విజయలక్ష్మి, అనిల్‌కుమార్, యాదగిరి, శ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీటీసీ, భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని డివిజన్ కేంద్రంలోని శ్రీ స్వయంభూ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించనున్న ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను దేవాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు గన్ను నర్సింహులుగుప్తా మాట్లాడారు. ఈనెల 8న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా 7వ తేదీన ఉదయం 11గం .35 నిమిషాలకు శ్రీ స్వయంబు పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేరోజున సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు, 8న శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తారన్నారు. కల్యాణంపై కూర్చునే భక్తులు పసుపు, కుంకుమ, బియ్యం, పూలదండలు, కొబ్బరికాయలు, జాకెట్‌ముక్కలు, అగర్‌బత్తిలు, మంగళహారతి, రూ.1,016 తీసుకుని రావాలని, ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం 9849510860, 7386088851, 9849676700 నంబర్లలో సంప్రదించాలన్నారు. స్వామివారి కల్యాణం, శివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. పూజారి రామలింగయ్యశర్మ, మాజీ వార్డు సభ్యురాలు బొల్లు లక్ష్మీ, దేవాలయ అభివృకమిటీ బాధ్యులు గొరిశెట్టి శ్రీనివాస్, గన్ను రమేష్, పులి రమేష్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సీహెచ్.జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో 'ఏకశిల' విద్యార్థుల ప్రతిభ



నగదు బహుమతి అందుకుంటున్న విద్యార్థి

జనగామ: హైదరాబాద్ ఓయూ క్యాంపస్ ఆడిటోరియంలో సోమవారం ప్రముఖ విద్యా వేత్త చుక్కా రామయ్య సతీమణి లక్ష్మీభాయ్ స్మారకార్థం జాతీయ స్థాయిలో నిర్వహించిన సీఎల్‌బీ టాలెంట్ టెస్ట్‌లో జనగామ ఏకశిల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులను గెలుచుకున్నారు. కె.దీప్తి (3వ తరగతి/ప్రథమ స్థానం), సీహెచ్ జశ్వంత్‌రెడ్డి(8వ తరగతి, ప్రథమ స్థానం), బి.సాచేత్(9వ తరగతి/నాల్గవ స్థానం), జె. రిశ్విత(5వ తరగతి, ఆరో స్థానం), వై.శ్రుతి కీర్తన(9వ తరగతి, ఏడో స్థానం), ఏ.రిషిధర్‌రెడ్డి(7వ తరగతి, 9వ స్థానం)లో నిలిచారు. ప్రథమ స్థానం పొందిన ఇద్దరు విద్యార్థులు ప్రొఫెసర్ కోదండరాం చేతలు మీదుగా రూ.25,00 చొప్పున నగదు బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న విద్యార్థులను ప్రిన్సిపాల్ ఇందిర, పాఠశాల సెక్రెటరీ చిర్ర ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

'వెంకటేశ్వర్లుకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వండి'

రఘునాథపల్లి: మాల సామాజిక వర్గానికి చెందిన పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అనేక సంవత్సరాలుగా బీజేపీకి అందించిన సేవలకు గాను అధిష్టానం గుర్తించి వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దండ్రె అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జ్‌గా, బిజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి సొంత నిధులు వెచ్చించిన ఆయన సేవలను గుర్తించి టికెట్ కేటాయించాలన్నారు. వెంకటేశ్వర్లుకు టికెట్ కేటాయిస్తే వరంగల్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. శ్రీరాములు, రాజు, శంకర్, అజయ్, శ్రీనివాస్, రమేష్, పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

బచ్చన్నపేట: మండలంలోని చిన్నరామన్‌చర్ల మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, తెలంగాణ జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో సోమవారం చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు మాజీ వార్డు మెంబర్లు బాలరాజు, మంద కమలాకర్ పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, నాయకులు నూకల బాల్‌రెడ్డి, మంత్రి అయిలుమల్లయ్య, బాల్నె రాజేష్, మల్లె సిద్దులు, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, దిలీప్, గొల్లపల్లి ఊర్మిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా 'పల్స్‌పోలియో'కు చర్యలు



పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న రవితేజ

దేవరుప్పుల: పల్స్‌పోలియో వంద శాతం నమోదు కోసం ఇంటింటా తిరిగి చర్యలు తీసుకుంటున్నట్లు మండల వైద్యాధికారి రాజపురి రవితేజ తెలిపారు. సోమవారం మండల వ్యాప్తంగా రెండో రోజు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మారుమూల గ్రామాల్లోని గిరిజన తదితర ఆవాస ప్రాంతాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటా తిరిగి పోలియో చుక్కలు వేశారు. 97 శాతం పూర్తవగా మిగితా మూడు శాతం మూడో రోజు పూర్తయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ భాగ్య, ఏఎన్ఎంలు దేవేంద్ర, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విధులు విస్మరిస్తే చర్యలు తప్పవు



సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ

దేవరుప్పుల: విధులు విస్మరిస్తే చర్యలు తప్పవని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న శాంతి భద్రతల విషయమై సమీక్షించారు. నిత్యం గ్రామాల సందర్శన, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందితో చర్చించారు. ఈయన వెంట స్థానిక ఎస్సై ఎస్ చెన్నకేశవులు ఉన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



జనగామ రూరల్: ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం తక్షణమే స్థలాలు ఇచ్చి వాటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గంగాపురం మహేందర్ అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమి పేదలకు పంచాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు సింగరపురం రమేష్, ఉపేందర్, కిష్టయ్య, శంకరయ్య, నాగేష్, మమత, సుధా, రజిత, యాకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు



పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఈనెల 7 నుంచి 11వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. సోమవారం ఆలయంలో కల్యాణం నిర్వహించే మండలం, మెట్లు, అగ్నిండాలు నిర్వహించే స్థలాలను ఈఓ, సీఐ మల్లారెడ్డి, ఎస్సై లక్ష్మీప్రసన్న కుమార్ పరిశీలించారు. మహాశివరాత్ర బ్రహ్మోత్సవాకుల భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు సీఐ తెలిపారు.

హస్తం గూటికి తొర్రూరు సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు



ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తొర్రూరు సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు

పాలకుర్తి టౌన్: మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డిని తొలగించేందుకు తొమ్మిది మంది డైరెక్టర్లతో కలిసి అవిశ్వాసానికి తీర్మానం చేస్తూ డీపీఓకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారం గడవకముందే అవిశ్వాసం వీగిపోవాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్న చైర్మన్‌తోపాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లను సోమవారం కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. అవిశ్వాసానికి ముందే కాంగ్రెస్ దూకుడు పెంచింది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత పట్టు పెంచుకునేందుకు దృష్టి సాధించారు. ఎల్లరాయిని తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్నప్పటికి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చాడనే అభియోగంతో అవిశ్వాసానికి శ్రీకారం చుట్టారు. అవిశ్వాసానికి డైరెక్టర్లు హాజరు కాకూడదనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీకి సహకరించిన చైర్మన్ గోనె మైసిరెడ్డిని చైర్మన్‌గానే కొనసాగించాలని ఝాన్సీరెడ్డి ప్రణాళికకు రంగం సిద్ధం చేశారు.

ఝాన్సీరెడ్డి సమక్షంలో చేరిక..

మండలంలోని తొర్రూరు సొసైటీ చైన్మన్ గోనె మైసిరెడ్డితోపాటు వైస్ చైర్మన్ బానోత్ రాంధన్ నాయక్, డైరెక్టర్లు దామరం అంజయ్య, పులి ప్రభాకర్‌గౌడ్, ముస్కు కేశవరెడ్డి, బీఆర్‌ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు ఏనుగు అంజిరెడ్డి బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైసిరెడ్డి మాట్లాడుతూ అవిశ్వాసం పేరుతో చైర్మన్‌గా ఉన్న తనను తొలగించేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కుట్ర చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రటరీ బొబ్బాల రమణారెడ్డి, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్, గడ్డం యాకసోమయ్య, పుసులాది వెంకటేష్, బక్క పుల్లయ్య, గోనె మహేందర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.